**గాడిద పనికిమాలినతనానికి ప్రతీక మనకు. ఇంగ్లండ్ గాడిదరాణిగారి కథ చదివిన తర్వాతయినా ఇండియా గాడిదమీద సానుభూతి కలుగుతుందేమో!**

# గ్రే క్వీన్

'హేమ'

ఒక రోజు మధ్యాహ్నం తీరిగ్గా కూర్చుని ఆ రోజే ఇండియానుంచి వచ్చిన వారపత్రికలోని సీరియల్‌లో లీనమైపోయిన నన్ను మా యింటిప్రక్క వాళ్ళ అబ్బాయి "మార్క్" మాటలు డిస్టర్బ్ చేశాయి.

"లుక్ డాడీ షి ఈజ్ బ్యూటిఫుల్, ఈజ్‌న్ట్ షి?"

"ఓహ్ లవ్‌లీ గ్రే కలర్",

"రియల్లీ షి ఈజ్ ఎ ప్రెట్టీ గర్ల్"

"షి ఈజ్ వండర్‌ఫుల్!"

ఎవరినబ్బా అంతగా పొగుడుతున్నారు అనుకుంటూ విండో కర్టెన్ కొద్దిగా తొలగించి చూశాను.

నా కళ్ళకు కన్పించిన దృశ్యం- "పక్కవాళ్ళ యింటివెనక గార్డెన్ లో (గార్డెన్ అంటే నిజంగానేపూలతోటకాదు సుమండీ పిచ్చిగా మొలిచిన గడ్డినైనా, ఇంటివెనక స్థలంలో ఏ ముళ్ళకంప మొలిచినా సరే "గార్డెన్" అంటారీ ఇంగ్లీషు వాళ్ళు) ఓ గాడిద దట్టంగామొలిచిన పొడుగాటి గడ్డిని ఆకలిగా ఉందేమో ఆత్రంగా పీక్కుతింటూంది. ఆ గాడిద అందాన్ని చూసన్న మాట ఆ తండ్రీకొడుకులు తెగ మురిసిపోతున్నారు. నా కళ్ళకైతే అది మామూలుగా మా వూళ్ళో "కంచర గాడిద"లాగానే కన్పించింది.

"ఆహా! ఇంగ్లీషువారూ! మీరెంతటి సౌందర్యాధకులు. గాడిదలో కూడా సౌందర్యాన్ని చూడగల్గుతున్నారంటే మీకు నా హృదయపూర్వక జోహార్లు" అనుకోకుండా ఉండలేకపోయాను.

ఆ తండ్రీకొడుకులు దాన్ని తెగ పొగుడుతూ సంబరంగా చూస్తుండగానే ఆ గాడిద స్వంతదారు కాబోలు వచ్చాడు. అది వారానికి రెండుసార్లు తప్పించుకు పారిపోతుందనీ కాపలా కాయలేక చస్తున్నాననీ, దాన్ని యెవరికైనా అమ్మేదా మనుకుంటున్నాననీ తనగోడు వెళ్ళబోసుకున్నాడు.

మార్క్ కళ్ళు మిలమిల మెరిశాయి. ఇంట్లోకి పరుగెత్తి తల్లినికూడా తీసుకొచ్చి ఓ అరగంటసేపు పోరాడి మొత్తంమీద గాడిదను సాధించాడు.

ఇక చూడాలి వారి హడావుడి యింతా అంతా కాదు. ముందుగా దానికేం పేరు పెట్టాలా అని ఆలోచించారు. చివరికి మార్క్ చెప్పాడు "గ్రే క్వీన్" అని.

అప్పటికప్పుడు అది పారిపోకుండా వాళ్ళ గార్డెన్ చుట్టూ "ఫెన్స్" కట్టడం మొదలుపెట్టారు. పాపం "గాడిద" సారీ. "గ్రే క్వీన్" మాత్రం యెవరినీ పట్టించుకోకుండా సీరియస్‌గా గడ్డి తినడంలో యెంజాయ్ చేస్తూంది. కుతూహలంగా దానినే గమనిస్తున్న "మార్క్" ఒక్కక్షణం ఏదో ఆలోచించి లోపలికి పరుగెత్తి మరునిముషంలో ప్లేట్‌లో బటర్ రాసిన బ్రెడ్‌టోస్ట్, ఓ కేక్‌ముక్క పట్టుకొచ్చాడు. అవి అది తింటుందా? అనే అనుమానం నాకొచ్చింది కాని, ఒక్కక్షణంలో ప్లేట్ ఖాళీ అయింది. అయితే గాడిదకు కేక్‌లు ఇష్టమేనన్న మాట.

"ఓహో గార్ధభరాజమా! ఏమి నీ వైభోగం. ఇండియాలో ధనవంతులకే గాని లభ్యంకాని "కేక్ ముక్క" తినే అదృష్టం నీకేగదా" గాడిదను మనసులోనే అయినా అభినందించకుండా ఉండలేకపోయాను.

గ్రే క్వీన్ కడుపునిండా భోంచేసి భుక్తా



# వర్షర్తు సంహారం

ఆషాఢ నవోఢ గ్రౌడాలుగా రుజువై
శ్రవణపేయమైన వర్షాధారలకు పేరుబడ్డ
శ్రావణం విచ్చేసి నిష్క్రమించబోతున్నా
రాజినుకూ పోజినుకైనాలేక
మేమనుభవిస్తున్నాం ఎండల కాక
ఎడా తెంపూలేని దివారాత్రాల వుక్క

వండకోక్క పబ్బానికో సుబ్బరంగా
పేడలికినట్టుంది మేఘమేలేని ఆకాశం
మెరుపుల రంగవల్లులూ వురుముల తాషామర్పాలూ
మాకు మాత్రం శూన్యం మా స్థితి జీవహైన్యం — శూన్యం
పసందైన శ్రీనాథుడి విందా, పాడా? అదంతా కల్పనా కావ్యం
'ఆయనే వుంటే మంగలెందుకం'దట ఒక విధవరాలు.
రా, రమ్మని కొమ్మల కొస చేతులెత్తి పిలిచి దించే
చెట్లు వరసలుంటేనా? ముళ్ళ తుప్పలే అన్నీను.
కమాన్, స్టాండపాన్ ద బెంచ్ అని ఆజ్ఞాపించే
గుహాంతాల పర్వతాలా? దుమ్మూ కుమ్మూ సలిపే సుడిగాడుపు
అందని మానిపండైన ఆ నల్లటి ఆవిరి బెలూను నేరేడుపండు
చితకందే, చినుకైనా కిందికి వదలందే? పులకరించందే?
ప్రకృతి మాకు యేటా చేస్తున్నదల్లా అపకృతి–దుర్విధా?
వర్షాజల వీణావాదనలో మా సీమ అపశ్రుతి–తప్పదా?
ఇది ఘోరమే కాదు—
అడ్డులేని క్రౌర్యం!

— ఫణి

యాసం తీర్చుకోడానికి ఓ మూల కూర్చుంది. ఇంతలో మార్క్ తల్లి బకెట్‌లో వేడినీళ్ళు, సబ్బు, టవల్ తీసుకొచ్చింది. మార్క్ సహాయంతో ముగ్గురూ కలిసి గాడిద రాణీగారికి గులాబీ పరిమళంతో ఘుమఘుమలాడే సబ్బుతో తలంటిపోసి మల్లెపువ్వులాంటి టవల్‌తో ఒళ్ళంతా తుడిచారు.

గ్రే క్వీన్ మారుపలకకుండా అన్ని సపర్యలూ బుద్ధిగా చేయించుకుని ఓ నాలుగుసార్లు తృప్తిదీరా గొంతెత్తి శ్రావ్యంగా పాడింది. ఆ పాటతో నా చెవుల త్రుప్పు వదిలినట్లయింది.

గ్రేక్వీన్‌గారి రాజభోగాలన్నీ కన్నులారా వీక్షించుచూ ఆనందపడుచుండగా మా వంశోద్ధారకుడు "వంశీ" స్కూలు నుండి "మమ్మీ వాటార్యూ డూయింగ్?" అంటూ ఇల్లదిరిపోయేలా అరుస్తూ వచ్చాడు. ఆ "మమ్మీ" శబ్దం విన్న నాకు చిర్రెత్తుకొచ్చి "ఈసారి మమ్మీ గిమ్మీ అన్నావంటే నాలుక చీరేస్తాను. మమ్మీ అట మమ్మీ! చచ్చిపోయిన శవాలను "మమ్మీ" లంటారు. తెలుగులో వాగి తగలడు" అంటూ శక్తికొద్దీ కసురుకున్నాను. వాడు బిత్తరపోయి చూస్తూ "ఆల్‌గే అమ్మా! టేలుగ్ లోన్ మాటడ్తను" అన్నాడు. వాడికి త్రాగడానికిన్ని పాలు పోసి ప్రక్కవాళ్ళ "గ్రే క్వీన్" ఉదంతం వివరించాను. వాడా గ్రే క్వీన్‌ను చూడాలన్న కుతూహలంతో సగం పాలే త్రాగి ప్రక్క యింటికి పరుగెత్తాడు ఆ వెళ్ళడం మళ్ళీ నేను పిలిచేవరకూ రాలేదు.

వచ్చీ రాగానే "అమ్మా టేలుగ్ లో డాంకీని యేమాంట్రూ" అని అడిగాడు. "గాడిద" అంటారని చెప్పాను. "మరి ఆ 'గడీద్'కు యేమైనా పేడ్ మా?" అన్నాడు. "ఏం పెడావురా? మన గార్డెన్‌లో గడ్డి కోసుకెళ్ళు" అన్నాను. "ఛ అమ్మా! నీక్ ఏమ్ తేల్ దూ-గడీద్ గాడ్డి తీన్ దూ. వాళ్ దన్‌కీ కేక్స్, బిస్కెట్స్ పెడ్‌తూన్‌రూ" అన్నాడు

మనం కేక్ లేం పెడ్తాంగానీ ఇన్ని శనగలు నానపోసి రేపు తీసికెళ్ళి పెట్టు" అన్నాను. డబ్బాలోని శనగలు వాడికిస్తూ. వాడు సందేహంగా చూస్తూ "మరి అమ్మా గడీద్ శాన్‌గల్ తీంట్‌దా?" అడిగాడు. "ఏమోరా గుర్రం గుగ్గిళ్లు తింటుందని తెలుసుకాని గాడిద తింటుందో లేదో తెలియదు" అన్నానువిసుగ్గా.

ఓ నెల రోజులు మా చుట్టుప్రక్కల ఇళ్ళపిల్లలందరికీ 'గ్రే క్వీన్'తో ఆడుకోవడంతో. పెద్దలందరికీ దాని అందాన్ని పొగడడంతో సరిపోయింది.

ఉన్నట్లుండి హఠాత్తుగా గ్రే క్వీన్ మాయమయింది. పిల్లలందరి ముఖాలు దిగాలుపడిపోయాయి. మార్క్ అయితే ఏడవడం మొదలెట్టాడు. మార్క్ తల్లిదండ్రులు గ్రే క్వీన్ అన్వేషణలోపడారు. వారం రోజులైంది. పదిహేను రోజులైంది కాని గ్రే క్వీన్ జాడ మాత్రం దొరకలేదు.

మార్క్ రోజురోజుకీ దిగులుపడి అన్నం, నీళ్ళు మానేసి చిక్కి శల్యమై జ్వరం తెచ్చుకున్నాడు. ఆ జ్వరంలో కూడా "మై గ్రే క్వీన్, మై స్వీట్ హనీ! హౌ బ్యూటిఫుల్ యువర్, మై క్వీన్, మై లవ్" ఇలా కలవరిస్తున్నాడు. పాపం మార్క్ తలిదండ్రులు గాభరాపడిపోయి పోలీస్ రిపోర్టిచ్చారు.

ఎట్టకేలకు పోలీస్ రిపోర్టిచ్చిన వారం రోజులకు ప్రక్కఊళ్లో ఒకరింట్లో దొరికింది. ఆరా తీయగా ఇదివరకు మార్క్ వాళ్ళకు దాన్ని అమ్మిన పెద్దమనిషే ప్రక్క ఊరివాళ్ళకు కూడా అమ్మినాడని తెల్సింది. ఈ గొడవ తెల్సిన మరో ఊరివాళ్ళిద్దరు వచ్చి లబో దిబో మొత్తుకున్నారు- వాళ్ళకు కూడా ఇలాగే అమ్మితే అది ఒక రోజు కనబడకుండా మాయమయిందని. వీళ్ళందరి మొత్తుకోళ్ళు, విన్నపాలూ విన్న పోలీసువాళ్ళు మర్నాటికల్లా ఆ పెద్దమనిషిగారిని వెతికి పట్టుకున్నారు. అసలు సంగతేమంటే ఆ పెద్దమనిషి అందరికీ అమ్మినట్లు నటించి కొన్ని రోజులకు ఏ అర్ధరాత్రో దాన్ని అపహరించి మళ్ళీ వేరే వాళ్ళకు అమ్మి

డబ్బు చేసుకోవడం. ఇదీ ఆ రిటైరయిన పెద్దమనిషిగారి వృత్తి.

ఇది జరిగిన కొన్ని రోజులకు మా 'వంశీ' అడిగాడు. "అమ్మా! ఇండియాల్ కూడ్ గడీద్‌ను ఈల్‌గా పేంచ్ కూంట్ రా?" అని.


ఇండియాలో "గాడిద" స్థానం ఎలాంటిదో వివరాలు వివరంగా వివరిస్తూ "తోటి మానవులకన్నా యెక్కువగా సాటి ప్రాణులను ప్రేమించే సుగుణం విదేశీయులదంటే అతిశయోక్తి కాద"ని చెప్పాను వాడికి.

నేను చెప్పిందంతా శ్రద్ధగా విన్న 'వంశీ' తెలుగులో మాట్లాడాలన్నది మర్చి[illegible].

"ఓ బ్లేమి! మైడియర్ గడీద్!

"ఇన్ ఇండియా నో బడీ వాంట్స్ యూ!

"ఇన్ ఇంగ్లాండ్ ఎవ్రీబడీ వాంట్స్ యూ!" అన్నాడు దీర్ఘంగా నిట్టూరుస్తూ!

MCA/PDC/62/Tel